డిసిసిబి ఛైర్మన్‌గా నేడు గన్ని ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

డిసిసిబి ఛైర్మన్‌గా గన్ని వీరాంజనేయులు బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దీనికి సంబంధించి ఏలూరు డిసిసిబి ప్రధాన కార్యాలయం వద్ద విస్తృత ఏర్పాట్లు చేశారు. గత నెల 11న డిసిసిబి ఛైర్మన్‌గా గన్ని వీరాంజనేయులును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం ఆయన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. గన్ని ఆప్కాబ్ ఛైర్మన్‌గానూ నియమితులైన సంగతి తెలిసిందే.

ఏడాదైనా హామీల అమలేదీ..!

ఎన్నికల ఫలితాలొచ్చి నేటికి సంవత్సరం
ముందుకు సాగని 'చింతలపూడి'
పోలవరం నిర్వాసితులకు పూర్తి పరిహారంపై అయోమయం
లబ్ధిదారులకు అందని టిడ్కో ఇళ్లు, పామాయిల్ ఫ్యాక్టరీ హామీ అంతే
తాగునీటి సమస్యకు పరిష్కారం లేదాయే
ఫిషింగ్ హార్బర్, గోదావరిపై వంతెనతో సహా అన్ని హామీలూ అంతే

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఎన్నికల్లో కూటమి గెలుపొంది ఏడాది పూర్తయ్యింది. 2024 మే 13న ఎన్నికలు జరగ్గా.. జూన్ నాలుగో తేదీన ఎన్నికల ఫలితాలు వచ్చాయి. రెండు జిల్లాల్లో 14 అసెంబ్లీ, రెండు ఎంపీ స్థానాలు ఉండగా అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థులే గెలిచి క్లీన్‌స్వీప్ చేయడం అప్పట్లో సంచలనం సృష్టించింది. పాలకొల్లు, ఏలూరుతోపాటు పలు స్థానాల్లో ఊహించని స్థాయిలో భారీ మెజార్టీలతో కూటమి అభ్యర్థులు గెలుపొందారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన నేపథ్యంలో ఏకపక్షంగా పట్టం కట్టిన జిల్లాకు ఇప్పటి వరకూ చేసిందేమిటనే చర్చ జనాల్లో పెద్దఎత్తున సాగుతోంది. రోడ్లపై గుంతలు పూడ్చడం సైతం పూర్తికాని పరిస్థితి ఉంది. ఇంకా అనేక రోడ్లు గుంతలమయంగానే ఉన్నాయి. ఏలూరు నగరంలోని వంగాయగూడెం కేన్సర్ ఆసుపత్రి వద్ద రోడ్డే అందుకు నిదర్శనంగా చెప్పొచ్చు. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలకు ఎన్నికల్లో కూటమి నేతలుగా చంద్రబాబు, పవన్‌కల్యాణ్ అనేక హామీలు ఇచ్చారు. ఏడాది గడిచినా ఏ ఒక్కటీ అమలుకు నోచుకోని పరిస్థితి. మెట్ట ప్రాంతానికి అత్యంత అవసరమైన చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు ఇప్పటికీ మొదలు కాలేదు. దాదాపు నాలుగున్నర లక్షలకు సాగు నీరందించే ప్రాజెక్టు గురించి పట్టించుకునే నాథుడే లేకుండాపోయాడు. చింతలపూడి, నూజివీడు ఎన్నికల సభల్లో 2026 నాటికే చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. పనులు పురోగతి చూస్తే ఐదేళ్ల పాలనలోనైనా పూర్తవుతుందా అనే అనుమానాలు నెలకొన్నాయి. ఏడాది పాలనలో చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులపై జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు సమీక్షా సమావేశం నిర్వహించిన దాఖలాలు సైతం లేవంటే అతిశయోక్తి కాదు.

పోలవరం నిర్వాసితులకిచ్చిన హామీ అమలేదీ

రాష్ట్రానికి జీవనాడి అని నాయకులు పదేపదే చెబుతున్న పోలవరం ప్రాజెక్టుతో సర్వం కోల్పోతున్న నిర్వాసితులకు ఇచ్చిన హామీల అమలులోనూ చిత్తశుద్ధి లేకుండా పోయింది. ఎన్నికల పర్యటనలో భాగంగా కొయ్యలగూడెం వచ్చిన జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పోలవరం నిర్వాసితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. తనవంతుగా రూ.కోటి విరాళం ఇస్తున్నట్లు సైతం ప్రకటించారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో దాదాపు 135 నివాసిత ప్రాంతాలు ఉండగా 20 వేలకుపైగా కుటుంబాలు ఉన్నాయి. 41.15 కాంటూరులో ఉన్న గ్రామాలను జులై నాటికే ఖాళీ చేయించి గోదావరి వరదల నుంచి ఇబ్బంది లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. 41వ కాంటూరు పరిధిలో లేని అనేక గ్రామాలు వరదలకు మునిగిపోతున్నాయి. ఆయా గ్రామాలను గుర్తించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇప్పటి వరకూ ఆ గ్రామాలను 41వ కాంటూరు పరిధిలో కలపలేదు. మండలాన్ని యూనిట్‌గా తీసుకుని పరిహారం అందించాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదు. 18 ఏళ్లు నిండిన యువతకు పరిహారం ఇస్తామన్న హామీనీ నెరవేర్చలేదు. కొద్దిరోజుల క్రితం పునరావాస ప్యాకేజీ సొమ్ము కొంతమేర వేసినప్పటికీ ఇంటి విలువ, భూమికి భూమి, పునరావాస ఇళ్ల నిర్మాణం పూర్తి వంటివి జరగలేదు. జూన్ వచ్చేసింది. జులై నాటికి 41వ కాంటూరు పరిధిలోని గ్రామాలకు పూర్తి స్థాయి పరిహారం ఇవ్వకుండా ఏవిధంగా తరలిస్తారో తెలియని పరిస్థితి నెలకొంది.

టిడ్కో ఇళ్లులేవు.. ఇళ్ల పాత బకాయిలు ఇవ్వలేదు..!

తాము అధికారంలోకి వస్తే టిడ్కో ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అందిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఏడాది పూర్తయినా ఇప్పటి వరకూ ఏలూరు కార్పొరేషన్‌లో 11,816 ఇళ్లు, నూజివీడులో 2,640 టిడ్కో ఇళ్లు జంగారెడ్డిగూడెంలో 937, తాడేపల్లిగూడెంలో దాదాపు ఐదు వేల ఇళ్లు లబ్ధిదారులకు అందించలేదు. భీమవరంలో 9,600 ఇళ్లు ఉండగా ఇంకా ఇళ్లు అందజేయాల్సి ఉంది. దీంతో లబ్ధిదారులకు ఎదురుచూపులే మిగిలాయి. 2014-19 మధ్య ఎన్‌టిఆర్ గృహనిర్మాణ పథకంలో ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు పెండింగ్ బకాయిలు ఇస్తామని చెప్పారు. రెండు జిల్లాల్లో రూ.81.65 కోట్లు ఇవ్వాల్సి ఉన్నా నేటికీ జరగలేదు.

తాగునీటి సమస్యతో సహా అన్ని హామీలకూ తిలోదకాలు

డెల్టాలో తాగునీటి సమస్యతో జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆక్వా చెరువులతో తాగునీటి వనరులన్నీ కలుషితమయ్యాయి. గోదావరి నుంచి పైప్‌లైన్ వేసి తాగునీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. అయితే ఏడాదిలో ఒక్క అడుగూ ముందుకు పడలేదు. నరసాపురం ఫిషింగ్ హార్బర్ నిర్మాణం, గోదావరిపై వంతెన నిర్మాణం ఇలా ఏ ఒక్కటీ నెరవేర్చలేదు. పెదవేగిలోని పామాయిల్ ఫ్యాక్టరీ పాతది కావడంతో నూనెశాతం సరిగా రావడం లేదు. దీంతో తెలంగాణలోని ఫ్యాక్టరీలపై ఆధారపడాల్సి వస్తోంది. కొత్త ఫ్యాక్టరీ నిర్మాణం చేయాలని అప్పట్లో రైతులు కోరారు. పామాయిల్ రైతుల సమస్యలను తీరుస్తామని చెప్పినా ఇప్పటికీ కొత్త ఫ్యాక్టరీ నిర్మాణం గురించి ఆలోచన సైతం చేయని పరిస్థితి ఉంది.

అమానుషం

చిన్నారిపై వృద్ధుడు అత్యాచారం - నిందితునిపై బాలిక మేనమామ దాడి

ప్రజాశక్తి - ఆకివీడు

చిన్నారులపైనా అఘాయిత్యాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి.. మృగాళ్లు మాయమాటలతో పిల్లల జీవితాలను ఛిద్రం చేస్తున్నారు.. చిన్నారులని చూడకుండా వారిపై అత్యాచారానికి పాల్పడుతున్నారు.. ఎనిమిదేళ్ల చిన్నారిపై 60 ఏళ్ల వృద్ధుడు అత్యాచారానికి పాల్పడిన ఘటన ఆకివీడులో చోటుచేసుకుంది.

నిందితుడు
షేక్ మీరా వలీ సాహెబ్

చిన్నారి తల్లిదండ్రులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిన్నారి కుటుంబం బతుకుదెరువు కోసం కొంతకాలం క్రితం ఆకివీడు వచ్చి మార్కెట్ ప్రాంతంలో నివాసం ఉంటోంది. ఆ దంపతులకు కుమార్తె (8) ఒక్కరే. రెండో తరగతి చదువుతోంది. వేసవి సెలవులు కావడంతో సోమవారం మధ్యాహ్నం చిన్నారి ఇంటి బయట ఆడుకుంటోంది. ఇంటి ఎదురుగా ఉంటున్న వృద్ధుడు షేక్ మీరా వలీ సాహెబ్ (60) ఆ చిన్నారిని బలవంతంగా ఇంట్లోకి తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. కొద్దిసేపటి తర్వాత ఇంటికొచ్చిన చిన్నారి పడుకోవడంతో తల్లి పట్టించుకోలేదు. సాయంత్రం వంట పని పూర్తి చేసుకుని భోజనం చేయాలని చిన్నారిని తల్లి కోరగా నొప్పి అని ఏడుస్తుండటంతో వెంటనే స్థానికంగా ఉన్న పిల్లల ఆసుపత్రికి తీసుకెళ్లారు. డాక్టర్ పరిశీలించి చిన్నారి అత్యాచారానికి గురైందని చెప్పడంతో తల్లిదండ్రులు నిర్ఘాంతపోయారు. దీనిపై వెంటనే చిన్నారి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల దర్యాప్తులో చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడిన వృద్ధుడు షేక్ మీరా వలీసాహెబ్‌గా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై డిఎస్‌పి జయసూర్య మంగళవారం మధ్యాహ్నం ఆ ప్రాంతానికి వెళ్లి విచారణ చేపట్టారు.

నిందితునిపై బ్లేడుతో చిన్నారి మేనమామ దాడి

అత్యాచారానికి గురైన చిన్నారి మేనమామ పోలీసుల అదుపులో ఉన్న నిందితుడు షేక్ మీరా వలీ సాహెబ్‌పై మంగళవారం ఉదయం దాడి చేశాడు. తన మేనకోడలికి జరిగిన అన్యాయంపై ఆగ్రహంగా ఉన్న ఆయన ఒక్కసారిగా బ్లేడుతో నిందితుని పీక కోశాడు. అప్రమత్తమైన పోలీసులు షేక్ మీరా వలీసాహెబ్‌ను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం ఓ ప్రయివేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. ప్రస్తుతం మీరా వలీ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. నిందితునిపై దాడికి పాల్పడిన మేనమామ వలీ వంటి నిండా రక్తం చూసి పోలీస్ స్టేషన్లో సొమ్మసిల్లి పడిపోయాడు. అతడిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు.

న్యాయం చేయాలి
డిఎస్‌పికి సిపిఎం, ఐద్వా నేతల వినతి

సంఘటన పట్ల ఐద్వా నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సిపిఎం, ఐద్వా నాయకులు డోకల లక్ష్మి, సందక ఉదయ కుమారి, దొడ్డి పద్మ, బొక్కా కళ్యాణి చిన్నారి తల్లిదండ్రులను పరామర్శించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో డిఎస్‌పి జయసూర్యను కలిసి మాట్లాడారు. ఎస్ఐ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు.

వైసిపి నేతల పరామర్శ

నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ జామి హైమావతి, వైస్ ఛైర్‌పర్సన్ పుప్పాల సత్యనారాయణ పండు, వైసిపి పట్టణ అధ్యక్షులు అంబటి రమేష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాధితులకు న్యాయం చేయాలని వారు కోరారు.

నిందితునికి టిడిపి సభ్యత్వం రద్దు
దోషిని శిక్షించండి : టిడిపి

మార్కెట్ వద్ద చిన్నారిపై అత్యాచారానికి పాల్పడిన మీరా వలీ సాహెబ్‌ను టిడిపి ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు మోటుపల్లి ప్రసాద్ ప్రకటించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వలీ పార్టీలో సాధారణ సభ్యుడిగా ఉన్నారు తప్ప, ఏనాడూ ఏ కార్యక్రమాలకూ హాజరు కాలేదని తెలిపారు. వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి నవ్వుకోట్ల రామారావు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బొల్ల వెంకట్రావు, గంధం ఉమా సత్యనారాయణ, సీనియర్ నాయకుడు గుంట్ల గణపతి పాల్గొన్నారు.

నిందితుడిని బహిరంగంగా ఉరి తీయాలి : వైసిపి

అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని బహిరంగంగా ఉరితీయాలని వైసిపి శ్రేణులు డిమాండ్ చేశాయి. మంగళవారం వైసిపి పట్టణ అధ్యక్షులు అంబటి రమేష్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. చిన్నారికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియో ప్రకటించాలని డిమాండ్ చేశారు. పార్టీ మండల అధ్యక్షులు నంద్యాల సీతారామయ్య, మున్సిపల్ ఛైర్‌పర్సన్ జామి హైమావతి, పట్టణ అధ్యక్షులు అంబటి రమేష్, నాయకులు ధనరాజు ఎన్.సావిత్రి మోరా జ్యోతి, కుంకట్ల దానయ్య, గేదెల అప్పారావు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలి

సిపిఎం ఆధ్వర్యాన సచివాలయాల వద్ద ధర్నాలు, వినతిపత్రాలు అందజేత

తాడేపల్లిగూడెం : ధర్నా చేస్తున్న సిపిఎం నేతలు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ఎన్నికల్లో కూటమి మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కర్రి నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం భాగ్యలక్ష్మీపేట, సీతారాంపేట సచివాలయాల వద్ద ధర్నాలు చేపట్టారు. అనంతరం 10 సచివాలయాల కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి సంవత్సరం గడిచినా అమలు చేయకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వం ఏటా 15 శాతం పన్నుల భారాలు మోపితే, కూటమి ప్రభుత్వం అదనంగా మరో 20 శాతం పన్నులు వేసి రాష్ట్ర ప్రజలపై పెనుభారాలు వేయాలని చూస్తోందన్నారు. తాడేపల్లిగూడెం పట్టణ ప్రజలపై రూ.3 కోట్ల ఆస్తి పన్ను భారం పడుతోందన్నారు. దీన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ఇంటి వద్దకే రేషన్ సౌకర్యాన్ని తప్పుపడుతూ కూటమి ప్రభుత్వం రేషన్ డిపోలు ప్రారంభించడం సిగ్గుచేటన్నారు. సిపిఎం పట్టణ కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని ప్రగల్భాలు పలికి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ మాటే మారిచారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేని పక్షంలో దశలవారీగా ఆందోళనలు చేపట్టి ప్రభుత్వానికి తగు బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు జవ్వాది శ్రీను, గొన్నాబత్తుల నాగేశ్వరరావు, పార్టీ సభ్యులు చిట్టేటి సత్యనారాయణ, అయినాల సత్యనారాయణ, నరమాల కృష్ణ, రావి శ్రీనివాసరావు, మేరపురెడ్డి గణపతి, పతివాడ నాగేంద్రబాబు పాల్గొన్నారు. సిపిఎం జగన్నాథపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో జగన్నాథపురం సచివాలయం వద్ద నిరసన తెలిపి అనంతరం సచివాలయ కార్యదర్శి రామచంద్రరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు కండెల్లి సోమరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రోడ్లపై గుంతలు పూడ్చడం, పెన్షన్ రూ.3 వేల నుంచి రూ.4 వేలు పెంచి ఇవ్వడం తప్ప సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీలగాది నాయుడు, కండెల్లి రమేష్ బాబు, పిలా కోటేశ్వరరావు, గజ్జరపు వెంకటేశ్వరరావు, కోనవరపు నాగభూషణం పాల్గొన్నారు.

భీమవరం : కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వాసుదేవరావు డిమాండ్ చేశారు. స్థానిక 9వ వార్డు సచివాలయం వద్ద చిన్న రంగనిపాలెం శాఖ ఆధ్వర్యంలో సచివాలయ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి సిపిఎం శాఖా కార్యదర్శి అన్యం రాంబాబు అధ్యక్షత వహించగా వాసుదేవరావు మాట్లాడారు. ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగించాలనే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే రానున్న కాలంలో గత వైసిపి ప్రభుత్వానికి పట్టినగతే ఈ ప్రభుత్వానికీ పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చల్లబోయిన వెంకటేశ్వరరావు, ఎం.వైకుంఠరావు, స్థానికులు పాల్గొన్నారు.

భీమవరంలో..

పెంటపాడు : సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలని కోరుతూ మండలంలో సచివాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం సిపిఎం మండల కన్వీనర్ సిరపరపు రంగారావు, నాయకులు చిర్ల పుల్లారెడ్డి అలంపురం, దర్శిపర్రు సచివాలయాల కార్యదర్శులకు వినతిపత్రాలు సమర్పించారు. వారు మాట్లాడారు. అలంపురంలో ప్రభుత్వాలు మారినా తాగునీరు, డ్రెయినేజీ, పారిశుధ్య సమస్యలు పరిష్కారం కావడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వడ్డాది సన్యాసిరావు, దూలం ప్రసాద్ లంకలపల్లి అప్పారావు, గోపీ, జక్కంశెట్టి బంగారయ్య, పాపారావు, పోల్ నాయుడు, దుర్గ, శీను, కవల కృష్ణ పాల్గొన్నారు.

మొగల్తూరు : కూటమి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం మండల నాయకులు యడ్ల చిట్టిబాబు డిమాండ్ చేశారు. మొగల్తూరులోని 2వ సచివాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తల్లికి వందనం అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అనంతరం సచివాలయ కార్యదర్శి గంటా సుబ్బారావుకు వినతిపత్రం అందజేశారు. సిపిఎం నాయకులు కొత్తపల్లి నాగరాజు, వీర పాండురంగారావు, కొల్లాటి బాబూరావు, కడలి ఏడుకొండలు, చిలకలపూడి నాగేశ్వరరావు, సల్ల శ్రీనివాస్ ప పాల్గొన్నారు.

పాలకొల్లు : టిడిపి ఇచ్చిన హామీలు అమలు చేయాలని మాజీ ఎంఎల్ఎ దిగుపాటి రాజగోపాల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు 23వ, 30వ వార్డు సచివాలయాల వద్ద ధర్నా చేసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ ప్రజా పంపిణి వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. రేషన్ ద్వారా ఇచ్చే సరుకులు పెంచాలన్నారు. కన్వీనర్ జవ్వాది శ్రీనివాసరావు, చల్లా సోమేశ్వరరావు, వై.అజయ్‌కుమార్, తాలబత్తుల గంగరాజు, మల్లుల లక్ష్మీనారాయణ, శ్రీను పాల్గొన్నారు.

యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

ప్రజాశక్తి - పెనుగొండ రూరల్

యోగాను రోజువారీ దినచర్యలో భాగంగా చేసుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలు రావని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. మంగళవారం పెనుగొండలోని వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ఆవరణ వద్ద యోగాంధ్ర - 2025లో భాగంగా సుమారు రెండు వేల మందితో నిర్వహించిన యోగా అభ్యాసన కార్యక్రమంలో కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఆచంట ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ, జిల్లా ఎస్‌పి అద్నాన్ నయీం అస్మి, జెసి టి.రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ క్రీడాకారిణి మరియు యోగ మాస్టర్ ట్రెయినర్ బి.శిరీష, ఆయుష్ శాఖ యోగా గురువులు బడుగు చంద్రశేఖర్, పడాల రామచంద్రారెడ్డి అధికారులతో యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో జూన్ 21వ తేదీ వరకూ యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. నేడు పెనుగొండలో నిర్వహించిన కార్యక్రమంలో రెండు వేల మంది భాగస్వాములై విజయవంతం చేశారన్నారు. ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకూ 5,800 మంది యోగా శిక్షకులు ఉన్నారని, సమయం దొరికినప్పుడు ప్రతి ఒక్కరూ యోగా చేయాలని తెలిపారు. ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నెల 21న వైజాగ్‌లో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు ప్రధాని నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొనే యోగ కార్యక్రమానికి 5 లక్షల మంది ప్రజలు పాల్గొనాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. యోగ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో భాగంకావాలన్నారు. యోగాను ప్రతి రోజూ సాధన చేసినట్లయితే దైనందిన జీవితంలో చురుగ్గా ఉండడంతో పాటు ఆరోగ్యకరమైన జీవితం సాగించేందుకు వీలుంటుందన్నారు. జిల్లా ఎస్‌పి అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగా ప్రాధాన్యతను తెలుసుకునేందుకు నెలరోజుల పాటు యోగాంధ్ర క్యాంపెయిన్ నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. జెసి టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యోగాను ప్రతి ఒక్కరి జీవితంలో భాగంగా చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన యోగా ప్రోటోకాల్ ప్రకారం యోగాంధ్ర క్యాంపెయిన్ జరుగుతున్నట్లు తెలిపారు. ఈ నెల 9వ తేదీన భీమవరం అల్లూరి సీతారామరాజు స్మృతి వనం వద్ద నిర్వహించే యోగాభ్యసన కార్యక్రమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ దాసిరాజు, డిఎస్‌పి శ్రీవేద, జిల్లా టూరిజం శాఖ అధికారి ఎవి.అప్పారావు, డిఇఒ ఇ.నారాయణ, తహశీల్దార్ జి.అనితకుమారి, ఎంపిడిఒ టి.సూర్యనారాయణమూర్తి, గ్రామ సర్పంచి నక్క శ్యామల సోనీ పాల్గొన్నారు.

యోగా చేస్తున్న కలెక్టర్, ఎంఎల్ఎ, అధికారులు

వారికి ఇంటి వద్దకే రేషన్ సరుకులు : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

వికలాంగులు, దీర్ఘకాలిక అస్వస్థులు, వయోవృద్ధులు రేషన్ సరుకులు పొందడంలో చింత లేదని, వారి ఇంటి వద్దనే డీలర్లు అందజేస్తున్నారని కలెక్టర్ చదలవాడ నాగరాణి స్పష్టం చేశారు. మంగళవారం ఏడో వార్డు గాంధీనగర్‌లో స్థానిక రేషన్ డీలర్ నారి నరసింహారావు దీర్ఘకాలం అస్వస్థతతో మంచానికే పరిమితమైన గుమ్మళ్ల రామారావు, వృద్ధులు సిద్ధిరెడ్డి రామారావు ఇంటికి వెళ్లి పంపిణీ చేస్తున్న రేషన్ ప్రక్రియను కలెక్టర్ నాగరాణి, జెసి టి.రాహుల్ కుమార్‌రెడ్డి సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారునికి వెసులుబాటు ఉన్న సమయంలో రేషన్ సరుకులు నిరభ్యంతరంగా పొందొచ్చన్నారు. జిల్లాలో మొత్తం 1,052 చౌక ధరల దుకాణాల పరిధిలో 5,58,019 రేషన్ కార్డులు ఉండగా, జూన్ మూడు నాటికి 1,78,583 మంది లబ్ధిదారులు స్వయంగా చౌక ధరల దుకాణానికి వచ్చి రేషన్ తీసుకెళ్లారని తెలిపారు. జిల్లాలో మొత్తం 70,770 మంది వికలాంగులు, వృద్ధులు ఉండగా 21,050 మందికి డీలర్ ఇంటికి వెళ్లి రేషన్ అందజేశారని తెలిపారు. కలెక్టర్ వెంట రావి రవికుమార్, డిఎస్ఒ సరోజ, ఎఎస్ఒ రవిశంకర్, సిఎస్ ఆర్ఐ ఎ.సురేష్, విఆర్ఒ ఎ.సూర్యకాంతం ఉన్నారు.

నగదు బదిలీ అంటే రేషన్ వ్యవస్థ రద్దుకే

సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్

భీమవరం:రేషన్‌కు బదులు నగదు బదిలీ అంటే రేషన్ సరుకుల రద్దుకు కుట్రేనని సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ తెలిపారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రేషన్ వద్దను కుంటే నగదు బదిలీ చేస్తామని సిఎం చంద్రబాబు ప్రకటించడాన్ని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయం ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేయడం తప్ప పకడ్బందీగా అమ లు చేయడం కాదని పేర్కొన్నారు. క్రమక్రమంగా రేషన్ సరుకులు తీసుకోకుండా రేషన్ షాపులను పూర్తిగా తీసేయాలనే ఆలోచనే అని తెలిపారు. అక్రమాలు, అవినీతి ఉంటే వాటిని అరికట్టే చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు ఉపయోగించుకోలేని బియ్యం ఇవ్వడం కాకుండా తెలంగాణ తరహాలో సన్న బియ్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నగదు బదిలీ వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోతారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ఉండబట్టే బియ్యం ధరలు అరకొర నియంత్రణలో ఉంటున్నాయని తెలిపారు. రేషన్ సరఫరా లేకుంటే బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలు అమాంతం పెరిగిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. తక్షణం రేషన్ సరుకులు షాపులతో పాటు ఇంటింటికీ కూడా వాహనాల ద్వారా ఇవ్వాలని, అన్ని రకాల నిత్యవసర సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణం నగదు బదిలీ ఆలోచనను విరమిం చుకోవాలని లేనిపక్షంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.

పెళ్లింట్లో గ్యాస్ లీక్..

పెళ్లి కొడుకుతోపాటు మరో ఆరుగురికి గాయాలు - ఎసి, వాషింగ్ మిషన్ దగ్ధం

ప్రజాశక్తి - పెనుగొండ రూరల్

పెళ్లింట వంట గ్యాస్ లీక్ అవ్వడంతో ఏడుగురు గాయాలపాలయ్యారు. ఈ ఘటన పెనుగొండలోని చెరుకువాడలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. పెనుగొండకు చెందిన ఇవ్వల విజయ కుమారుడు శ్రీనివాస్‌కు ఈ నెల నాలుగో తేదీ బుధవారం పెళ్లి జరగనుంది. ఈ నేపథ్యంలో ఇంట్లో బంధులవులతో సందడిగా ఉంది. ఈ క్రమంలో విజయ మంగళవారం ఉదయం టిఫిన్ తయారు చేస్తుండగా ఒక్కసారిగా గ్యాస్ లీక్ అవ్వడంతో మంటలు వ్యాపించాయి. దీంతో పక్కనే ఉన్న ఎసి, వాషింగ్ మిషన్ పూర్తిగా దగ్ధమయ్యాయి. గ్యాస్ వద్దే ఉన్న విజయతో పాటు ఐదుగురు బంధువులు గాయపడ్డారు. మంటలు అదుపు చేసే క్రమంలో పెళ్లికొడుకు శ్రీనివాస్‌కు గాయాలయ్యాయి. బుధవారం సాయంత్రం పెళ్లి జరగాల్సి ఉంది. గాయపడిన ఏడుగురు తణుకు ప్రయివేటు హాస్పటల్లో చికిత్స పొందుతున్నారని బంధువులు తెలిపారు.



కాలిపోయిన వాషింగ్ మిషన్

పెట్టుబడి సాయం సాగుదారులకు ఇవ్వాలని ధర్నా

ప్రజాశక్తి - నరసాపురం

ప్రభుత్వం పెట్టుబడి సాయం రూ.20 వేలను సాగుచేసే కౌలురైతులకు ఇవ్వాలని ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు డిమాండ్ చేశారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పేరుతో పంటకు పెట్టుబడి సాయం భూయజమానులతో పాటు కౌలురైతులకు ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. అయితే గత ప్రభుత్వం తెచ్చిన కౌలు చట్టం వల్ల నూటికి 40 మందికి కూడా గుర్తింపు కార్డులు లేవన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం గుర్తింపు కార్డులున్న భూమిని కౌలురైతులతో పాటు గుర్తింపు కార్డులు లేని కౌలు రైతులను గుర్తించి పెట్టుబడి సాయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ ఐతం సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలురైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామన్నారు. కౌలురైతుల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కవురు శ్రీను, పిల్లి కామేశ్వరరావు, కౌలురైతులు భారతల నాగేశ్వరరావు, కవురు ఆంజనేయులు, దిడ్ల నరేష్ బాబు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న నేతలు

పింఛన్ వెరిఫికేషన్‌కు వికలాంగుల పాట్లు

స్లాట్ కోసం వేచి చూస్తున్న వికలాంగులు

నరసాపురం: ప్రభుత్వం వికలాంగులకు పింఛన్ కావాలంటే కచ్చితంగా పింఛన్ రీ వెరిఫికేషన్ చేయించుకోవాలని ఆదేశాలు జారీ చేయడంతో పింఛన్ మంజూరు ఎలా ఉన్నా వారికి మాత్రం కష్టాలు తప్పడం లేదు. రాష్ట్రం లోని వివిధ జిల్లాల్లోని ఆస్పత్రుల్లో సదరన్ స్లాట్లు గడువులు ముగియడం, కొంత మందికి సక్రమంగా అవ్వక పోవడంతో వికలాంగులు ఎండలను సైతం లెక్క చేయకుండా పింఛన్ రీవెరిఫికేషన్ చేయించుకుంటున్నారు. ఇంత కష్టాలు పడినా పింఛన్ అనుమతికి సదరన్ ఒకే అయ్యి పెన్షన్ వస్తుందనే నమ్మకం లేదన్న వాదనలు వికలాంగుల నుంచి వినిపించడం గమనార్హం.

కష్టించి పనిచేసే వారికే పదవులు : మంతెన రామరాజు

టిడిపి అధ్యక్షునిగా కోళ్ల సీతారాం, ప్రధాన కార్యదర్శిగా కొయ్యలగడ్డ

భీమవరం టౌన్ : కష్టించి పనిచేసే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఎపిఐఐసి ఛైర్మన్ మంతెన రామరాజు అన్నారు. నియోజకవర్గంలోని టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోట సీతారామలక్ష్మి అధ్యక్షతన వీరవాసరం, భీమవరం మండలాల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంతెన రామరాజు మాట్లాడుతూ టిడిపిలో కష్టించి పనిచేసే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని, నూతనంగా పదవి లభించిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు కూటమి నాయకులతో సమన్వయం చేసుకొని పార్టీని బలోపేతం చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ విజయానికి విశేషకృషి చేయాలని తెలిపారు. అనంతరం జరిగిన ఎన్నికలో టిడిపి మండల అధ్యక్షునిగా కోళ్ల సీతారాం, ప్రధాన కార్యదర్శిగా కొయ్యలగడ్డ గణపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

టిడిపి అధ్యక్ష, కార్యదర్శుల ఎంపికపై హర్షం

అధ్యక్ష కారదర్శులను అభినందిస్తున్న టిడిపి శ్రేణులు

వీరవాసరం : వీరవాసరం మండల టిడిపి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా కొల్లేపర శ్రీనివాసరావు, వీరవల్లి శ్రీనివాసరావులు మరోసారి ఎన్నికైయ్యారు. భీమవరంలో ఆ పార్టీ జిల్లా కార్యలయంలో జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు, భీమవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోట సీతారామలక్ష్మి సమక్షంలో అధ్యక్ష, కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిని మరోసారి ఎన్నికోవడం పట్ల టిడిపి మండల శ్రేణుల నుంచి హర్షం వ్యక్తమవుతుంది. మహానాడు నిర్వహించే తేది నాటికే పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంది. అయితే పార్టీ పదవుల కేటాయింపులో మైనార్టీ సామాజిక వర్గానికి ప్రాధన్యత ఇవ్వాలంటూ ప్రతిపాదనలను ఆయా సామాజికవర్గాల నాయకులు, పార్టీ పెద్దల ముందుకు తీసుకొచ్చారు. ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు మైనార్టీ సామాజిక వర్గాల నాయకులకు ప్రాధాన్యత దక్కపోవడంతో కనీసం పార్టీ పదవులలోనైనా ప్రాధాన్యత ఇవ్వాలంటూ పట్టుపట్టడంతో పార్టీ అంతర్గత చర్చలలో వారి ప్రతిపాదనలు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. దీంతో సకాలంలో టిడిపి కమిటీలను ఏర్పాటు చేయడంలో జాప్యం చోటుచేసుకుంది. ఎట్టకేలకు పార్టీలో ఏకాభిప్రాయం కుదరడంతో మరోసారి టిడిపి మండల పగ్గాలు కొల్లేపర, వీరవల్లికి అప్పజెప్పారు.

5లోపు ఎన్‌పిసిఐ లింక్ చేసుకోవాలి

విద్యాశాఖ అధికారులు

పెనుమంట్ర : తల్లికి వందనంకు ఆధార్ ఎన్‌పిసిఐ లింక్ 5వ తేదీ లోపు చేసుకోవాలని విద్యాశాఖ అధికారులు మంగళవారం ఇక్కడ తెలిపారు. ఈ పథకం కింద 12న స్కూల్ ఓపెన్ చేసిన రోజు నుంచి ప్రారంభమవుతుందని, పాఠశాల్లో 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల తల్లులు అందరూ అర్హులు అన్నారు. ప్రతీ సంవత్సరం రూ.15 వేల తల్లుల ఖాతాలకు జమ అవుతుందని, ఇది తల్లులకు ఆర్థిక సహాయం గాను, పిల్లలకు స్థిరమైన విద్య కొనసాగింపుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

తాడేపల్లిగూడెం : ఇటీవల రైలు ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబానికి, ప్రమాదవశాత్తు గాయపడిన వ్యక్తికి రాష్ట్ర విప్, ఎంఎల్‌ఎ బొలిశెట్టి శ్రీనివాస్ ఆర్థిక సాయం అందించారు. కొండ్రుపోలు భగత్ సింగ్ కాలనీకి చెందిన దుర్గారావు కుమారుడు గంజ శ్రీనివాస్ ఇటీవల జరిగిన రైలు ప్రమాదంలో మరణించారు. భగత్ సింగ్ కాలనీ జనసేన ఇన్‌ఛార్జి కర్రి సురేష్ సిఫార్సు ఎంఎల్‌ఎ బొలిశెట్టి శ్రీనివాస్ వద్దకు గంజ శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులకు సహాయం కోరుతూ తీసుకువెళ్లగా తక్షణం స్పందించిన ఆయన రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కర్రి సురేష్, వర్తనపల్లి కాశీ, అడపా ప్రసాద్, టి.గురుమూర్తి, పైబోయిన వెంకట్రావు, వెంకటేష్, శ్రీను, రవి పాల్గొన్నారు.

పట్టణ 1వ వార్డుకు చెందిన జనసేన క్రియాశీలక సభ్యుడైన పవన్ కళ్యాణ్ ఇటీవల ప్రమాదవశాత్తు గాయాలపాలు కావడంతో జనసేన తరుపున రూ.15,700 క్రియాశీల సహాయం మంగళవారం ఎంఎల్‌ఎ క్యాంపు కార్యాలయం వద్ద ఎంఎల్‌ఎ అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేన క్రియాశీలక సభ్యత్వం ద్వారా ఆపదలో ఉన్న సభ్యులకు పార్టీ తరుపున పూర్తి సహకారాలు అందిస్తామన్నారు.

సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

తణుకు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి బాధితులకు ఆర్థిక సహాయం అందించడంలో ఆలస్యం లేకుండా తోడ్పడుతున్నాయని తణుకు ఎఎంసి చైర్మన్ కొండేటి వల్లూరి మోహనరావు అన్నారు. మండలంలోని 15 మందికి మంగళవారం స్థానిక కూటమి పార్టీ కార్యాలయంలో రూ.8.10 లక్షల విలువైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూటమి నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా వైద్య సేవ ద్వారా అర్హత ఉండి వైద్యం చేయించుకోలేని పక్షంలో సొంత ఖర్చులతో వైద్యం చేయించుకున్న వారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ కొండేటి శివ, టిడిపి మండల అధ్యక్షులు పితాని మోహనరావు, జనసేన తణుకు మండల అధ్యక్షులు చిక్కాల వేణు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు స్పృహ ట్రస్ట్ చేయూత

పెనుమంట్ర : జిల్లాలో టెన్త్ టాపర్‌గా నిలిచిన పిట్టల వేమవరం విద్యార్థిని రావి అశ్వినికి రాజమండ్రిలోని స్వచ్ఛంద సంస్థ స్పృహ ట్రస్ట్ విద్యానిధి నజరానా కోసం ఎంపిక చేసినట్లు మండలంలోని పొలమూరుకు చెందిన ప్రముఖ సమతా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ స్థాపక అధ్యక్షులు తాడిపర్తి సంపత్ రావు మంగళవారం ఇక్కడ తెలిపారు. ఈమేరకు రాజమండ్రి స్పృహ ట్రస్ట్, బాబాసాహెబ్ అంబేద్కర్ ఐడియాలజీ ప్రభుత గల బలహీన, పేద విద్యార్థులను ఇంటర్, కార్పోరేట్ కళాశాలలో చదివించడానికి నిర్వహించిన అర్హత పరీక్షలో 98/100 మార్కులతో రావి అశ్విని ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు. ఈ ఘనత సాధించిన విద్యార్థిని అశ్వినికి రాజమండ్రి తిరుమల కళాశాలలో చదవడానికి గాను ఏడాదికి రూ.2.50 లక్షల చొప్పున మొత్తం రూ.5 లక్షలు స్పృహ ట్రస్ట్ కట్టడం జరుగుతుందని ట్రస్ట్ నిర్వాహకులు తెలపడం అభినందనీయమని అన్నారు. గతనెల ఈ విద్యార్థినికి పొలమూరులో జరిగిన జిల్లా టెన్త్ ప్రతిభావంతులకు చేసిన అభినందన కార్యక్రమంలో రూ.5 వేల నగదు, మెమెంటో, ప్రశంసా పత్రంతో పాటు ప్రభుత్వ ప్రణాళిక శాఖ జాయింట్ డైరెక్టర్ గేదెల శ్రీనుబాబు చేతుల మీదుగా సత్కరించడం జరిగిందని సంపత్ రావు అన్నారు.

విద్యార్థినికి సైకిల్ అందజేత

ప్రజాశక్తి - పాలకొల్లు

ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా పాలకొల్లు వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు సౌజన్యంతో స్థానిక గర్ల్స్ హైస్కూల్లో ఆరవ తరగతి చదువుతున్న పేద విద్యార్థిని మాదిరెడ్డి ప్రణతీదేవికి సైకిలును క్రీడాపురి యోగా సత్యంగారు గీన గోవర్ధన వీధిలోని కళ్యాణ మండపంలో అందించారు. సుధాకరరావు మాట్లాడుతూ ఆరోగ్యం, కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణ కోసం సైకిలును విరివిగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, యోగా ట్రైనర్ జన్నా కళ్యాణ్, మహిళలు పాల్గొన్నారు.

కూలర్ల బహూకరణ

ప్రజాశక్తి - పాలకొల్లు

యునైటెడ్ కప్ సర్వీస్ క్లబ్ సభ్యులు మద్దాల రాంప్రసాద్, వాసు, కటారి నాను సహకారంతో పాలకొల్లు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి రూ.40 వేల విలువ చేసే 2 భారీ కూలర్లు అందించారు. క్లబ్ డైరెక్టర్ డాక్టర్ ముచ్చర్ల సంజయ్, గవర్నర్ పెనుమర్తి రామాంజనేయులు చేతుల మీదుగా దేవస్థానానికి కూలర్లు బహూకరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు, కార్యదర్శులు జక్కంపూడి మదన్, వెలకొండ దుర్గాప్రసాద్, కటారి నాను, గున్నం విశ్వేశ్వరరావు, మద్దాల రాంప్రసాద్, కనమూరి ప్రభాకర్, పాస్యాల రవి, కొండేటి సూరిబాబు, ఉసెల శ్రీను, గుండుమోలు వీరాస్వామి పాల్గొన్నారు.

ప్రజాశక్తి
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

విద్యతో పాటు మహిళల చట్టాలపై అవగాహనుండాలి

పలుచోట్ల కిషోరి వికాసం శిక్షణ కార్యక్రమం

ప్రజాశక్తి - భీమవరం టౌన్

బాలికలు యుక్త వయసు నుండే సమాజంలో ఎదురయ్యే అనేక అంశాలపై ముఖ్యంగా మహిళల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ పీడీ సుజాత రాణి అన్నారు. కిషోరి వికాసం వేసవి సెలువుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా 10వ రోజు మంగళవారం రాయలం అంగన్వాడీ సెంటర్, గూట్లపాడు అంగన్వాడీ సెంటర్‌లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయా పరిధిలో ఉన్న 11 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల లోపు బాలికలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల నష్టాలను వివరించారు. అలాగే రక్తహీనత బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు సూచించారు. రుతుక్రమం పరిశుభ్రత, లైంగిక విద్య వంటి వాటిపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా బాలల హక్కులకు భంగం కలిగితే వారికి ప్రత్యేకంగా పోక్సో చట్టం ఉందని దీనిపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఎవరికైనా ఏదైనా ఇబ్బంది జరిగితే 1098 ఈ నెంబరుకు సమాచారం అందిస్తే తక్షణమే అధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకుంటారని, అలాగే బాధితులకు రక్షణ కల్పిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ టి.లక్ష్మీకాంతం, చైల్డ్ ప్రొటెక్షన్ జిల్లా అధికారి నెహెమ్యా, సూపర్‌వైజర్స్ అనిల్ కుమారి, టీచర్స్ సిహెచ్.మహలక్ష్మి, మణమ్మ, హెల్పర్స్, బాలికలు పాల్గొన్నారు.


భీమవరం టౌన్‌లో..

గణపవరంలో..

భీమవరంలో..

గణపవరం: కిషోర బాలికల విద్యపై దృష్టి పెట్టి అభివృద్ధి చెందాలని గణపవరం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ తులసి అన్నారు. మంగళవారం స్థానిక నాలుగవ సచివాలయంలో కిషోర బాలికలకు విద్యపై అవగాహన కల్పించారు. విద్యలో అభివృద్ధి చెందితే సమాజంలో ధైర్యం గా ఉండి అందరికి ఆదర్శంగా నిలబడగలమని అన్నారు. కిషోర బాలికల వికాసంలో ఎంఎస్‌కె.లక్ష్మీ పరసమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, కిషోర బాలికలు, బాలురు పాల్గొన్నారు.

ఐసిడిఎస్ పిప్పర సెక్టార్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అంగన్వాడీ కేంద్రంలో కిషోర వికాసం వేసవి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిప్పర సెక్టార్ సూపర్‌వైజర్ సిహెచ్.దుర్గాభవాని కిషోర బాలికలకు సాధికారిత, నాయకత్వంపై వివరించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ జేమ్స్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పెనుమంట్ర : కిశోరి బాలికలు నాయకత్వ లక్షణాలు తప్పనిసరిగా నేర్చుకోవడం ప్రస్తుత సమాజంలో అవసరమని పెనుమంట్ర ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎస్.వెంకట లక్ష్మి అన్నారు. మంగళవారం కిషోరి వికాసం వేసవికాలం శిక్షణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మాముడూరు, సత్యవరం గ్రామాలలో నాయకత్వం, సాధికారత గురించి బాలికలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ కేలు, బిఎన్.స్వరూపా దేవి, శ్రీతనయ, అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు. కాగా పెనుమంట్ర, మార్టేరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని సెక్టార్లలో మంత్లీ సమావేశాలు నిర్వహించినట్లు ప్రాజెక్ట్ అధికారి అంగర కృష్ణకుమారి తెలిపారు.

భీమవరం : జీవితంలో స్థిరపడాలంటే చదువు ఒక్కటే మార్గమని సిడిపిఒ వాణి విజయ రత్నం అన్నారు. పాలకోడేరులో కిషోరి వికాసం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ వాణి విజయరత్న కిషోరి బాలికలకు నాయకత్వ లక్షణాలు, మహిళా సాధికారతపై అవగాహన కల్పించారు. కిషోరి బాలికలు చక్కగా చదువుకోవడంతోపాటు సమాజంపై అవగాహన పెంచుకోవాలన్నారు. చట్టాన్ని తెలుసుకోవడంతో పాటు చట్టానికి అనుగుణంగా నడుచుకుంటూ ముందుకు సాగాలన్నారు. డిసిపిఒ రాజేష్ మాట్లాడుతూ కిశోరి బాలికలు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్స్ పార్వతి, జిఎంఎస్‌కె.లలిత, అంగన్వాడీ వర్కర్లు విమల, రమణ, శాంతకుమారి పాల్గొన్నారు.

పెనుమంట్ర : మాట్లాడుతున్న సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి

CHANGE OF NAME

I, **MAJJI SAISRI** W/o Majji Bangaru Naidu, D.No. 11-1-64/B, Near Mosque, Darga Street, NARASAPURAM-534275, W.G.Dt. A.P. I have changed my name from **MEKA SAISRI** (Old name) to **MAJJI SAISRI** (New name) hence forth I am being called **MAJJI SAISRI** W/o Majji Bangaru Naidu, for all purposes.

CHANGE OF NAME

I, **MANISH KUMAR JAIN** S/o Sukhraj jain, D.No. 5-7-12, Bangaru Shopula Veedhi, Tailor Peta, NARASAPURAM-534275, W.G.Dt. A.P. I have changed my name from **MANISH JAIN** (Old name) to **MANISH KUMAR JAIN** (New name) hence forth I am being called **MANISH KUMAR JAIN** S/o Sukhraj jain, for all purposes.

యోగా కాదు.. వేతనాలు ఇవ్వండి : ఉపాధి కూలీలు

ప్రజాశక్తి - భీమవరం టౌన్

ఉపాధి కార్మికులు రెండు నెలలుగా పనులు చేస్తున్నా వేతనాలు ఇవ్వకపోగా పనులు చేశాక యోగాకు రమ్మని ఒత్తిడి చేయడం బహు విచిత్రంగా ఉందని సిఐటియు నాయకులు ఎం.ఆంజనేయులు, ఇంజేటి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గూట్లపాడు, గొల్లవానితిప్ప గ్రామాలలో ఉపాధి పనుల వద్దకు వెళ్లి కార్మికులతో సమావేశాలు నిర్వహించారు. రెండు నెలలుగా పనులు చేస్తున్నా వేతనాలు ఇవ్వలేదని, కొంతమంది కార్మికులు నిలవ పనులకు వెళ్లిపోతున్నారని, 11 గంటల వరకు ఉపాధి పనిచేసి ఆతరువాత యోగా చేయడానికి పంచాయతీకి పిలుస్తున్నారని కూలీలు తెలియజేశారని చెప్పారు. చెరువుల మధ్య కాలువల్లో పీకల్లోతు దిగి చెత్త మట్టి తీసి గట్లపై వేయడం చాలా కష్టం అవుతుందని కూలీలు చెప్పారని అన్నారు. ఈ సందర్భంగా ఆంజనేయులు, శ్రీనివాస్ మాట్లాడుతూ తమ పరిపాలన గొప్పగా ఉందని చెప్పుకుంటున్న పాలకులు రెండు నెలలుగా వేతనాలు ఇవ్వకపోతే వ్యవసాయ కార్మికులు ఎట్లా బతకాలో చెప్పాలన్నారు. రెండు రోజుల్లో ఉపాధి వేతనాలు విడుదల చేయకపోతే గ్రామస్థాయిలో పంచాయతీ ఆఫీసులో ముట్టడి చేపడతామని తెలియజేశారు. సమ్మర్ అలవెన్స్ లేదు, పే స్లిప్పులు లేవు, మజ్జిగ లేదు మరి గతం కంటే ఏం బాగుందో పాలకులే చెప్పాలని అన్నారు. తక్షణమే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశాల్లో రెండు గ్రామాలలోనూ ఉపాధి కార్మికులు పాల్గొన్నారు.

తణుకు : మండుటెండలో కష్టపడి పనిచేసిన కూలీలకు చెల్లించవలసిన వేతన బకాయిలు తక్షణం విడుదల చేయాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బళ్ల చినవీరభద్రరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పర్యటనలో భాగంగా ఇరగవరం మండలం గోటేరు, యర్రాయిచెరువు గ్రామాల్లో పనిచేస్తున్న ఉపాధి కూలీలను కలిసి సమస్యలు అడుగగా గత 10 వారాల నుంచి పనిచేస్తున్నప్పటికీ కూలి డబ్బులు చెల్లించకపోవడం వల్ల చేతిలో రూపాయి లేక ఇల్లు గడిపేందుకు చాలా కష్టంగా ఉందని వాపోయారన్నారు. తక్షణం వేతన బకాయిలు విడుదల చేయాలని, లేకుంటే కూలీలను ఐక్యం చేసి ఉద్యమ పోరాటాలకు సిద్ధం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కడలి దుర్గ, దొంగ రాజేశ్వరి, కవురు లక్ష్మీ, కండిబోయిన లోకేష్, చిట్టూరి స్వామి, కుడుపూడి వెంకటేశ్వరరావు, చింతపల్లి వెంకటరావు, జుత్తిగ శ్రీనివాసు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలే అజెండాగా సర్వసభ్య సమావేశం జరగాలి

విప్, ఎంఎల్‌ఎ బొలిశెట్టి శ్రీనివాస్

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా, ప్రజా సమస్యలే అజెండాగా ప్రజాప్రతినిధులు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో భాగస్వాములు కావాలని తాడేపల్లిగూడెం ఎంఎల్‌ఎ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు పి.శేషులత అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి గురువారానికి ఏడాది కావస్తుందని, ఇప్పటివరకు నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణంతో పాటు గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన ప్రజా ప్రయోజనకర నిర్మాణాలను పునర్‌నిర్మించామన్నారు. ప్రజలు ఉచితాలను కోరుకోవడం లేదనేది గత ఎన్నికల్లో తేటతెల్లమైందని, ప్రజలకు ఉపాధి అవకాశాలు చూపించి, ఉద్యోగాలు కల్పించాలి తప్ప వారిని ఉచితలకు అలవాటు చేయకూడదనేది తన సిద్ధాంతం అన్నారు. తహశీల్దార్ ఎం.సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన రేషన్ షాపుల్లో నిత్యావసర సరుకులు పంపిణీపై వివరించారు. మండలంలో వయోవృద్ధులు, వికలాంగులు కలిపి 8011 మందికి డీలర్లే నేరుగా రేషన్ సరుకులు పంపిణీ చేసే అవకాశం ఉందని వివరించారు. వీరితోపాటు ఎంపిడిఒ ఎం.విశ్వనాథ్, ఇరిగేషన్ ఎఇ అనిల్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ రాజా శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఎఇ రామకృష్ణ, ఎడిఎ మురళీకృష్ణ, తదితర శాఖల అధికారులు వారి శాఖలపై వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి సూర్పన రామకృష్ణ, జనసేన మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్, మండల ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

నకిలీ కరెన్సీ చలామణిలో ఐదుగురు అరెస్ట్

తణుకు ఎస్‌బిఐ సిడిఎంలో జమ చేసేందుకు యత్నం..

రూ.1.67 లక్షల నకిలీ కరెన్సీ నోట్ల స్వాధీనం..

తాడేపల్లిగూడెం డిఎస్‌పి విశ్వనాథ్

ప్రజాశక్తి - తణుకు

నకిలీ కరెన్సీ నోట్లు చలామణి చేస్తున్న ఐదుగురు వ్యక్తులను మంగళవారం తణుకు పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. తణుకు పట్టణంలోని ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచి వద్ద సిడిఎం మెషిన్‌లో జమచేయడంతో గుట్టురట్టైంది. ఈ ఘటనలో మరో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేయాల్సి ఉంది. మంగళవారం స్థానిక తణుకు పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను తాడేపల్లిగూడెం డిఎస్‌పి విశ్వనాథ్ వెల్లడించారు. పాలకొల్లు మండలం ఉల్లంపర్రు గ్రామానికి చెందిన అడబాల ఆంజనేయమూర్తి, పోడూరు మండలం జిన్నూరు గ్రామానికి చెందిన జుత్తిగ నాగరాజు, యలమంచిలి మండలం కాజ గ్రామానికి చెందిన దిగుమర్తి ఏసు, భీమవరం మండలం యల్లమెల్లిపురం గ్రామానికి చెందిన తోట రామచంద్రరావు, తణుకు ఎన్‌జిఒ కాలనీకి చెందిన పినిశెట్టి చక్రధర్‌లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.1,67,600 విలువైన 200 నోట్లు 838 స్వాధీనం చేసుకున్నారన్నారు. ఎన్‌జిఒ కాలనీకు చెందిన పినిశెట్టి చక్రధర్ గత నెల 15వ తేదిన స్థానిక ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచి వద్ద సిడిఎం మెషిన్ ద్వారా తన ఖాతాలోకి రూ.200 నోట్లు మొత్తం రూ.16,600 నగదును జమ చేశాడు. అయితే నగదు జమ కాకపోవడంతో అదే నెల 21న బ్యాంకు మేనేజర్‌కు ఫిర్యాదు చేశాడు. మరుసటి రోజున బ్రాంచి మేనేజర్ విరోతి సోమశేఖర్‌తో కలిసి సిబ్బంది సిడిఎం మెషిన్ తెరచి చూడగా జమ చేసేందుకు ప్రయత్నించి 83 నోట్లు జమ కాకపోగా అక్కడే ఇరుక్కున్నాయి. దీంతో అనుమానం వచ్చి పరిశీలించగా నకిలీ కరెన్సీ అని తేలడంతో తణుకు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తణుకు పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్.కొండయ్య ఆధ్వర్యంలో పట్టణ ఎస్‌ఐ కె.ప్రసాద్ ఒక బృందంగా ఏర్పడి సాంకేతిక సమాచారంతో దర్యాప్తు చేపట్టారని తెలిపారు. ఈ దర్యాప్తులో పాలకొల్లు మండలం ఉల్లంపర్రు గ్రామానికి చెందిన అడబాల ఆంజనేయులు గత 30 ఏళ్లుగా నకిలీ కరెన్సీ చలామణి చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 25 కేసుల్లో ముద్దాయిగా ఉన్నాడని గుర్తించి అతని వద్ద నుంచి మిగిలిన వారికి సరఫరా చేస్తూ మోసాలకు పాల్పడుతున్నట్లు గుర్తించామని తెలిపారు. ఆంజనేయులు తనకు బృందంగా ఏర్పాటు చేసుకున్న జుత్తిగ నాగరాజు, దిగుమర్తి ఏసు, తోట రామచంద్రరావు, పినిశెట్టి చక్రదర్‌లతో నకిలీ కరెన్సీ చలామణి చేయిస్తున్నట్లుగా నిర్ధారించామని తెలిపారు. వీరితో పాటు మరో ముగ్గురిని అరెస్టు చేయాల్సి ఉందని, వీరు పలు కేసుల్లో జైలు శిక్ష అనుభవిస్తున్నట్లు డిఎస్‌పి విశ్వనాథ్ తెలియజేశారు. ఈ కేసులో నిందితులను అరెస్టు చేయడానికి సహకరించిన తణుకు పట్టణ సిఐ ఎన్.కొండయ్య, పట్టణ ఎస్‌ఐ కె.ప్రసాద్, ఎఎస్‌ఐ బి.పోలయ్యకాపు, హెడ్ కానిస్టేబుల్ ఎంవివి.సత్యనారాయణ, కానిస్టేబుల్స్ ఎన్.అప్పారావు, షేక్ అక్బర్‌లాల్, డి.వెలగేశ్వరరావు, ఎం.శివాజీ, టి.రవి, జి.మోహనమురళీకృష్ణలను అభినందించారు. వీరికి జిల్లా ఎస్‌పి అద్నాన్ నయీంఅస్మీ రివార్డులు అందజేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ట్రైయినీ డిఎస్‌పి కె.మానస హాజరైయ్యారు.

ఇల్లు కట్టుకోండి రూ.2.30 లక్షలు ఇస్తారు : జెసి

ఆకివీడు : రూ.2 లక్షల 30 వేలు ఇస్తామని వెంటనే ఇల్లు కట్టుకోవాలని జెసి రాహుల్ కుమార్ రెడ్డి లబ్ధిదారులకు సూచించారు. పట్టా తీసుకుని ఇల్లు ఎందుకు కట్టుకోలేదు, మీకు ఏ విధమైన ఇబ్బంది వచ్చింది అంటూ జెసి ప్రశ్నించారు. స్థానిక ఉప్పర వీధిలోని గుల శ్రీదేవితో ఆయన మాట్లాడారు. మండలంలోని తాళ్లకోడులో ఇళ్ల పట్టాలు కేటాయింపు తర్వాత ఇల్లు కట్టుకోని వారి జాబితా, కట్టుకుని వేరే వారికి స్వాధీనపరిచిన వారి జాబితాలు గత నాలుగు రోజులుగా ఇక్కడ అధికారులు సర్వే చేశారు. ఈ సర్వేపై పరిశీలన జరిపేందుకు ఆర్‌డిఒ ప్రవీణ్ కుమార్ రెడ్డి జెసి రాహుల్ కుమార్ రెడ్డి వచ్చారు. ఇంటి యజమానులు, పట్టాదారులు కాకుండా ఇతరులు ఉన్న ఇళ్ల వద్దకు వెళ్లి మంగళవారం ఉదయం ఆర్‌డిఒ విచారణ జరిపారు. అనంతరం సాయంకాలం జెసి గత నాలుగు రోజుల విచారణ సర్వేని, రికార్డులను పరిశీలించారు. స్వయంగా కలిసి కారణాలు అడిగి తెలుసుకున్నారు. డ్వాక్రాలో లేని వారిని వెంటనే చేర్పించి వారికి రెండు సౌకర్యం వచ్చేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు.

పాస్‌పోర్ట్ పోయినది

యెలుమర్తి లలితా కుమారి, భర్త, బాలాజీ, డోర్ నెంబర్ 2-62, తాళ్ళ చెరువు రోడ్, చింతపర్రు, పాలకొల్లు మండలం, ప.గో.జిల్లా, ఎ.పి ప్రజలకు తెలియజేయునది ఏమనగా

నేను వైజాగ్ పాస్ పోర్ట్ ఆఫీస్ నుంచి ది. 05-10-2018 న **S5307368 నెంబర్, పాస్ పోర్ట్** తీసుకున్నాను. నేను నా ఒరిజినల్ పాస్ పోర్ట్ ను తీసికొని ది. 04-05-2025 న మా ఇంటి నుంచి పాలకొల్లుకు మోటార్ సైకిల్‌పై జెరాక్స్ కాపీలు తీయించుటకు రాగా దారిలో నా ఒరిజనల్ పాస్ పోర్ట్ పడిపోయింది. దారిలో ఎంత వెదికినా దొరకలేదు. కాబట్టి నా ఒరిజినల్ పాస్ పోర్ట్ ఎవరికైనా దొరికిన నా పై అడ్రస్‌కు అందజేయగలరు.

నా సెల్ నెంబర్: 99487 78977

దస్తావేజులు పోయినవి

పశ్చిమగోదావరి జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా, ఏలూరు నగరం తూర్పు వీధి ఆంజనేయస్వామి గుడి వద్ద, డోర్ నెంబర్. 7C-10-41 రు కాపురస్తులు శెట్టి పద్మావతి, భర్త: బాబురావు అను నాయొక్క ఒరిజినల్ లింకు దస్తావేజులు పడిపోయినవి. ఏలూరు ఆర్.సి లో 1వ పుస్తకం దస్తావేజు నెంబర్ **7335/1995** ది.04-11-1995 తేదీన రిజిస్టర్ కాబడి ఉన్నవి. సదరు ఒరిజినల్ లింకు దస్తావేజులు ది.18-05-2025 వ తేదీనాడు మా ఇంటి వద్ద నుండి పెద్ద పోస్ట్ ఆఫీస్ సమీపంలో జిరాక్స్ తీర్చుకునేందుకు వెళ్లగా మార్గం మధ్యలో పడిపోయాయి. ఎంత వెతికిన దొరకలేదు. ఎవరికైనా దొరికినచో ఈ కింది అడ్రస్ కు తెలియజేయగలరని కోరుచున్నాను.

శెట్టి పద్మావతి
W/o. బాబురావు
తూర్పువీధి, ఆంజనేయస్వామి గుడి వద్ద
ఏలూరు, ఏలూరు జిల్లా
సెల్ నెం: 90002 66217

దేవదాయ ధర్మదాయ శాఖ

భూములు కౌలు హక్కునకు టెండర్ - కమ్ - బహిరంగ వేలం ప్రకటన

పశ్చిమగోదావరి జిల్లా, ఇరగవరం మండలం, గోటేరు గ్రామంలో ఈక్రింది తెలిపిన దేవస్థానముల యొక్క సంపూర్ణ హక్కు భుక్తములో ఉండియున్న వ్యవసాయ భూములు 2025-2026 సం॥రం నుండి 2027-2028 సం॥రములకు గాను శ్రీ రామలింగేశ్వరస్వామి వారి దేవాలయ కార్యాలయము యందు శ్రీయుత తనిఖీదారు, దేవదాయ ధర్మదాయ శాఖ, తణుకు డివిజన్ వారి సమక్షమున సదరు దేవస్థానము ఫౌండర్ ట్రస్టీ వారిచే బహిరంగ వేలము నిర్వహించబడును. కావున పాటదారులు యావన్మంది పాటలో పాల్గొనవలసినదిగా కోరడమైనది.

I. శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం,గోటేరు, ఇరగవరం మండలం

వ.నెం.	భూమి ఉన్న గ్రామం	సర్వే నెంబరు	విస్తీర్ణం య.సెంట్లు	ధరావతు రూ.లో	కాలపరిమితి	వేలం జరుగు తేదీ, సమయం,ప్రదేశం
1	గోటేరు	39	6.12	3000/-	2025-2026 సం రం నుండి 2027-2028 సం రం వరకు అనగా 3 సం రంలు	ది 14.06.2025 వ తేదీ శనివారం ఉదయం గం.10.00 లకు సదరు గ్రామములోని శ్రీ స్వామి వారి ఆల యము నందు
2	గోటేరు	36/2	6.37	3000/-		
3	గోటేరు	37/1, 38/2	5.96	3000/-		
			18.45			

II. శ్రీ ఇరగవరం ధర్మాదాయం,గోటేరు, ఇరగవరం మండలం,

వ.నెం.	భూమి ఉన్న గ్రామం	సర్వే నెంబరు	విస్తీర్ణం య.సెంట్లు	ధరావతు రూ.లో	కాలపరిమితి	వేలం జరుగు తేదీ, సమయం,ప్రదేశం
1	ఇరగవరం	443	4.85	3000/-	2025-2026 సం రం నుండి 2027-2028 సం రం వరకు అనగా 3 సం రంలు	ది 14.06.2025 వ తేదీ శనివారం మధ్యాహ్నం గం.3.00 లకు సదరు గ్రామములోని శ్రీ స్వామి వారి ఆల యము నందు
2	అర్జునుడు పాలెం	533/1	1.12	3000/-		
			5.97			

నోట్: 1. GO నెం. 379 ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సదరు బహిరంగ వేలం పాట నిర్వహించబడును. 2. పాటదారు ధరావతు చెల్లించి పాల్గొను నిర్ణయం. 3. హెచ్చు పాటదారు పాట అయిన వెంటనే ఒక సంవత్సరం నగదు శిస్తు అడ్వాన్సుగా చెల్లించు నిర్ణయం మరియు 3 సం॥రముల శిస్తుకు సరిపడు హామీగా ఇచ్చే నిర్ణయం. మిగిలిన వివరములకు ఆఫీసు పనిచేయు వేళలలో సంప్రదించగలరు.

గోటేరు, తేది: 04-06-2025

సం/- **ఫౌండర్ ట్రస్టీ**

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి భీమవరం వారి కోర్టులో

ఐ.పి.నెం. 19/2025

పిటీషనర్ల పేర్లు వారి అడ్రస్సులు:-

1) మజ్జి పెద్దిరాజు, తండ్రి: సత్యనారాయణ, వయస్సు 46 సం॥, మగ, ఇండియన్, నివాసం: రంగమన్నార్‌పేట, పాలకొల్లు, ప్రస్తుతం డోరు నెం. 3-4, ఎఫ్.సి.ఐ.రోడ్డు, 18వ వార్డు, భీమవరం, భీమవరం మండలం, ప॥గో॥జిల్లా.

2) మజ్జి మాధవి, భర్త: పెద్దిరాజు, వయస్సు 34 సం॥, ఆడ, ఇండియన్, నివాసం: రంగమన్నార్‌పేట, పాలకొల్లు, ప్రస్తుతం డోరు నెం. 3-4, ఎఫ్.సి.ఐ.రోడ్డు, 18వ వార్డు, భీమవరం, భీమవరం మండలం, ప॥గో॥జిల్లా.

రెస్పాండెంట్లు : స్టాష్‌ఫిన్ అండ్ 41 మంది వగైరాలు:

రెస్పాండెంట్లు పేర్లు వారి అడ్రస్సులు:-

రెస్పాండెంట్-1 : స్టాష్‌ఫిన్ - 18వ ఫ్లోర్, మాగ్నం గ్లోబల్‌పార్క్, గోల్ఫ్‌కోర్స్, ఇఎక్స్‌టిరోడ్డు, ఎస్.ఇ.సి.58, గుర్‌గాం-122011, హర్యాణా స్టేట్, ఇండియా.

రెస్పాండెంట్-2 : రూపీరడీ - వాటికా ట్రియాంగిల్, 7వ ఫ్లోర్, మెహ్‌రోళి గుర్‌గాం రోడ్, బ్లాక్-బి, సుశాంత్ 10కె, ఫేజ్-1, గుర్‌గాం, హర్యాణా స్టేట్-122002, ఇండియా.

రెస్పాండెంట్-3 : మొబిక్విక్ - ఒన్ మొబిక్విక్ సిస్టమ్స్ లిమిటెడ్, యూనిట్ నెం.102, 1వ ఫ్లోర్, బ్లాక్-బి, పెగాసస్, గోల్ఫ్‌కోర్స్ రోడ్, సెక్టార్-53, గురుగ్రాం, హర్యాణా స్టేట్-122003, ఇండియా.

రెస్పాండెంట్-4 : ట్రూబ్యాలన్స్ - ది సర్కిల్ వర్క్, 5వ ఫ్లోర్, హుండా సిటీ సెంటర్, మెట్రోస్టేషన్, సెక్టార్-29, గురుగ్రాం, హర్యాణా స్టేట్-122001, ఇండియా.

రెస్పాండెంట్-5 : క్రెడిట్ బీ - 4వ ఫ్లోర్, మెరెసైడ్ హైట్స్, 1వ మెయిన్‌రోడ్, సాక్షి నగర్, పిఎఐ లేఅవుట్, మహదేవపుర, బెంగళూర్-560016.

రెస్పాండెంట్-6 : మనీవ్యూ - నెం.17, 3వ ఫ్లోర్, అవుటర్ రింగ్ రోడ్, బెల్లందూర్, బెంగళూర్, కర్నాటక స్టేట్-560087, ఇండియా.

రెస్పాండెంట్-7 : నవి - 2వ ఫ్లోర్, వైష్ణవి టెక్ స్క్వేర్, ఐ బళ్లూర్ విలేజ్, బెగుర్‌హూబ్లి, బెంగళూర్-560102, కర్నాటక స్టేట్-560102, ఇండియా.

రెస్పాండెంట్-8 : ఒలివి - స్మార్ట్ కాయిన్ ఫైనాన్షియల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇండిక్యూబ్‌గమ్మ, నెం.293/154/172, 2వ ఫ్లోర్, అవుటర్ రింగ్‌రోడ్, కదుబీసనహల్లి, బెంగళూర్, కర్నాటక స్టేట్-560103.

రెస్పాండెంట్-9 : ఇన్‌స్టామనీ - యూనిట్ నెం.1006, 10వ ఫ్లోర్, డి.ఎల్.హెచ్.పార్క్, ఎస్.వి.రోడ్, గోరేగావ్, వెస్ట్ ముంబై-400062, మహారాష్ట్ర స్టేట్, ఇండియా.

రెస్పాండెంట్-10 : రామ్‌ఫిన్‌కార్ప్ - 4338, పదం సింగ్ రోడ్, కరోల్‌బాగ్, న్యూఢిల్లీ-110005.

రెస్పాండెంట్-11 : లోన్‌ఫ్రంట్ - # 1, దోమ్‌లూర్ లేఅవుట్, నెక్స్ట్ టూ దోమ్‌లూరు పోస్ట్ ఆఫీస్, బెంగళూరు, కర్నాటక స్టేట్-560071

రెస్పాండెంట్-12 : కిస్సత్ -10వ ఫ్లోర్, టవర్-4, ఈక్వినాక్స్ పార్క్ ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్) ముంబై-400070.

రెస్పాండెంట్-13 : రింగ్ - ఆఫీస్ యూనిట్స్, 2.3 అండ్ 4, 10వ ఫ్లోర్, టవర్-4, ఈక్వినాక్స్ పార్క్, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్) ముంబై-400070, మహారాష్ట్ర స్టేట్, ఇండియా.

రెస్పాండెంట్-14 : పేమీ - లాజిక్స్ ఇన్‌ఫోటెక్ పార్క్ డి-5, 3వ ఫ్లోర్, సెక్టార్-59, నోయిడా యూ.పి. స్టేట్-201301.

రెస్పాండెంట్-15 : ఫాటాక్ పే - 1ఎ, ఫాటాక్ పే డిజిటల్ ప్రైవేట్ లిమిటెడ్, టెక్నోపోలీస్, నాలెడ్జి పార్క్, మహకాళీ కేవ్స్ రోడ్, అంధేరి, ఈస్ట్ ముంబై-93, ఇండియా.

రెస్పాండెంట్-16 : బ్రాంచ్ - 01, ఎడబ్ల్యూఎఫ్ ఐ ఎస్, స్పేస్ సొల్యూషన్స్, 4వ ఫ్లోర్, వి.ఐ.ఒ.యస్. టవర్స్, ఆఫ్ ఈస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హై-వే, సివిరి చెంబూర్ రోడ్, ముంబై, మహారాష్ట్ర స్టేట్-400037.

రెస్పాండెంట్-17 : బజాజ్ ఫిన్ సర్వ్ - బజాజ్ ఫిన్‌సర్వ్ ఆఫీస్, అహ్మద్ నగర్ రోడ్, విమన్ నగర్, పూణే-411014.

రెస్పాండెంట్-18 : స్టాష్‌ఫిన్ - 18వ ఫ్లోర్, మాగ్నం గ్లోబల్‌పార్క్ గోల్ఫ్‌కోర్స్, ఇఎక్స్‌టిరోడ్డు, ఎస్.ఇ.సి.58, గుర్‌గాం-122011, హర్యాణా స్టేట్, ఇండియా.

రెస్పాండెంట్-19 : ట్రూబ్యాలన్స్ - ది సర్కిల్ వర్క్, 5వ ఫ్లోర్, హుడా సిటీ సెంటర్, మెట్రోస్టేషన్, సెక్టార్-29, గుర్‌గాం-122001, హర్యాణా స్టేట్, ఇండియా.

రెస్పాండెంట్-20 : క్రెడిట్‌బీ - 4వ ఫ్లోర్, మెరెసైడ్ హైట్స్, 1వ మెయిన్ రోడ్, సాక్షి నగర్, పిఎఐ లేఅవుట్, మహదేవపుర, బెంగళూర్-560016.

రెస్పాండెంట్-21 : మనీవ్యూ - నెం.17, 3వ ఫ్లోర్, అవుటర్ రింగ్ రోడ్, బెల్లందూర్, బెంగళూర్, కర్నాటక స్టేట్-560087.

రెస్పాండెంట్-22 : ఫిబే - 404, ద ఛాంబర్స్, నియర్ గణపతి మందిర్ చౌక్, సామ్రాట్ చౌక్, విమన్ నగర్ రోడ్, పూణే, మహారాష్ట్ర స్టేట్-411014.

రెస్పాండెంట్-23 : కిస్సత్ - 10వ ఫ్లోర్, టవర్-4, ఈక్వినాక్స్ పార్క్ ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్) ముంబై-400070, మహారాష్ట్ర స్టేట్, ఇండియా.

రెస్పాండెంట్-24 : రింగ్ - ఆఫీస్ యూనిట్స్, 2,3 అండ్ 4, 10వ ఫ్లోర్, టవర్-4, ఈక్వినాక్స్ పార్క్, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్) ముంబై-400070, మహారాష్ట్ర స్టేట్, ఇండియా.

రెస్పాండెంట్-25 : పేమీ - లాజిక్స్ ఇన్‌ఫోటెక్ పార్క్ డి-5, 3వ ఫ్లోర్, సెక్టార్ -59, నోయిడా యూ.పి. స్టేట్-201301.

రెస్పాండెంట్-26 : ఫాటాక్ పే-1ఎ, ఫాటాక్ పే డిజిటల్ ప్రైవేట్ లిమిటెడ్, టెక్నోపోలీస్, నాలెడ్జి పార్క్, మహకాళీ కేవ్స్ రోడ్, అంధేరి, ఈస్ట్ ముంబై-93, ఇండియా.

రెస్పాండెంట్-27 : బ్రాంచ్-01, ఎడబ్ల్యూఎఫ్ ఐ ఎస్, స్పేస్ సొల్యూషన్స్, 4వ ఫ్లోర్, విఐఒఎస్ టవర్స్, ఆఫీస్ ఈస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హై-వే, సివిరి చెంబూర్ రోడ్, ముంబై, మహారాష్ట్ర స్టేట్-400037.

రెస్పాండెంట్-28 : రూపీరడీ - వాటికా ట్రయాంగిల్, 7వ ఫ్లోర్, మెహ్‌రోళి గుర్‌గాం రోడ్, బ్లాక్-బి, సుశాంత్ 10కె, ఫేజ్-1, గుర్‌గాం, హర్యాణా-122002.

రెస్పాండెంట్-29 : ఎమ్‌పాకెట్ - పిఎస్ శ్రీజన్ కార్పోరేట్ పార్క్, టవర్-1, 1204, సెక్టార్-5, కొలకత్త, వెస్ట్ బెంగాల్ -700091.

రెస్పాండెంట్-30 : హెచ్.డి.ఎఫ్.సి. క్రెడిట్ కార్డ్ - నెంబర్ బిజ్ గ్రో 4577 0460 0226 7456 ద మేనేజర్ హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ కార్డ్స్ డివిజన్, డోర్ నెం.94, ఎస్‌పిఎస్టేట్, బస్-స్టాండ్ వావిన్, మెయిన్‌రోడ్, మొగప్పైర్, వెస్ట్ చెన్నై -600058.

రెస్పాండెంట్-31 : ఆర్‌బిఎల్ బ్యాంక్ క్రెడిట్‌కార్డ్ నెం. ఆఫ్ సూపర్ కార్డ్ 5256 1188 3123 1857, ఆర్ బి ఎల్ బ్యాంక్: లిమిటెడ్ కార్డ్స్ ఆపరేటింగ్ సెంటర్ యూనిట్ - 306-311, 3వ ఫ్లోర్, జెఎమ్‌డి మెగా పోలీస్, సోహ్నారోడ్, గుర్‌గ్రాం - 122018.

రెస్పాండెంట్-32 : యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్‌కార్డ్ ఎస్ 4700 1101 0746 9621 మేనేజర్, కస్టమర్‌కేర్, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, సిపియు, 1వ ఫ్లోర్, గిగాప్లెక్స్, ప్లాట్ నెం.1, టి-5, నవిముంబై - 400708.

రెస్పాండెంట్-33 : యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్‌కార్డ్ నియో 5305 6202 2706 6822 మేనేజర్, కస్టమర్‌కేర్, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, సిపియు, 1వ ఫ్లోర్, గిగాప్లెక్స్, ప్లాట్ నెం.1, టి-5, ఎమ్ ఐ డి సి ఎయిరోళి నాలెడ్జిపార్క్, ఎయిరోళి నవిముంబై - 400708.

రెస్పాండెంట్-34 : ఎస్‌బిఐ కార్డ్ - సింప్లీ క్లిక్ 5287 3498 8595 4978 ఎస్‌బిఐ కార్డ్స్ అండ్ పేమెంట్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎస్‌బిఐ కార్డ్) డి ఎల్ ఎఫ్ సైబర్ సిటీ టవర్-సి, బ్లాక్-2, బిల్డింగ్-3, 12వ ఫ్లోర్, డిఎల్‌ఎఫ్ ఇనిఫినిటి టవర్స్, గుర్‌గ్రాం హర్యాణా స్టేట్ - 122002.

రెస్పాండెంట్-35 : యియ్యపు స్వరాజ్యలక్ష్మి, భర్త: రామచంద్రరావు, వయస్సు 68 సంవత్సరాలు, ఆడ, నివాసం: రేపాక సత్రం వెనుక, ఫావుకార్‌పేట, పాలకొల్లు - 534260.

రెస్పాండెంట్-36 : సందక వెంకట దుర్గారావు అలియాస్ వెంకన్న, తండ్రి: నాట్‌నోన్, వయస్సు 35 సంవత్సరాలు, మగ, నివాసం: రేపాక సత్రం వెనుక, ఫావుకార్‌పేట, పాలకొల్లు - 534260.

రెస్పాండెంట్-37 : రాజా రామలక్ష్మి, భర్త: నారాయణ, వయస్సు 60 సంవత్సరాలు, ఆడ, నివాసం: సూర్య పబ్లిక్ స్కూల్, పాలకొల్లు, ప॥గో॥ జిల్లా.

రెస్పాండెంట్-38 : క్రొవ్విడి రామలింగేశ్వరరావు, తండ్రి: నాట్‌నోన్, వయస్సు 60 సంవత్సరాలు, మగ, నివాసం: భారతీయ విద్యా భవన్ వెనుక, శ్రీరాం పేట, పాలకొల్లు, ప॥గో॥ జిల్లా.

రెస్పాండెంట్-39 : దేవిరెడ్డి సూర్యకుమారి, వయస్సు 50 సంవత్సరాలు, ఆడ, నివాసం: కృష్ణభవాని హాస్పటల్ ప్రక్కన, పాలకొల్లు, ప॥గో॥ జిల్లా.

రెస్పాండెంట్-40 : పూలు రమణ, తండ్రి: నాట్‌నోన్, వయస్సు 40 సంవత్సరాలు, ఆడ, బిజినెస్, బొమ్మన షోరూం ప్రక్కన, మెయిన్‌రోడ్డు, పాలకొల్లు, ప॥గో॥ జిల్లా.

రెస్పాండెంట్-41 : ఎస్ బాలాజీ రెడ్డి, తండ్రి: నాట్‌నోన్, వయస్సు 55 సంవత్సరాలు, మగ, సుజాత లక్ష్మి ఫైనాన్స్, నివాసం: అనపర్తి, తూ॥గో॥ జిల్లా.

రెస్పాండెంట్-42 : ద అఫిషీయల్ రిసీవర్, ఏలూరు, ఏలూరు జిల్లా.

పై నంబరు పిటీషనులో పిటీషనర్లు అయిన 1) మజ్జి పెద్దిరాజు, 2) మజ్జి మాధవి గార్లను ఇన్సాల్వెంట్‌గా ఉత్తర్వులు జారిచేయమని మరియు వీరి ఇరువురు తాలూకు ఆస్తులను ఆఫీసియల్ రిసీవర్ గారిని అడ్మినిస్టరు చేయమని శ్రీయుత పై వారి కోర్టులో పిటిషను దాఖలు చేసుకునియున్నారు. దానిపై ప్రజానికానికి ఎవ్వరికైనను ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల ది. **18-06-2025 సం.రం తేదిన ఉదయం గం. 10-30 ని॥లకు** శ్రీయుత పై కోర్టు వారి యెదుట హాజరు అయి వారి ఆక్షేపణలు తెలియచేసుకోవలెను.

మారెళ్ళ నరసింహమూర్తి
భీమవరం పిటీషనర్ తరుపున అడ్వకేట్
ది. 01-06-2025 తటవర్తి వారి వీధి, భీమవరం-1
సెల్: **89775 86684**